క్లుప్తంగా

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

జమ్మికుంట: ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడటంతో గీతకార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన వొల్లాల ఐలయ్య బుధవారం తాటి చెట్టు ఎక్కుతుండగా మోకుజారి కిందపడ్డాడు. తోటి కార్మికులు గమనించి చికిత్స నిమిత్తం జమ్మికుంటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఐలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కొండపాక రమేశ్, వొల్లాల చిరంజీవి, మాచర్ల సదానందం, గీతా కార్మిక సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వొల్లాల సాంబయ్య కోరారు.

అనారోగ్యంతో ఇంగ్లిష్ లెక్చరర్ మృతి


గాజుల రఘు(ఫైల్)

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామం వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఇంగ్లిష్ లెక్చరర్ గాజుల రఘు గత రెండు నెలల క్రితం అనారోగ్యానికి గురయ్యాడు. హైదరాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. పదేళ్లుగా హుజూరాబాద్‌లోని హైస్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్ బోధిస్తున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు. రఘు మృతిపట్ల మాజీ ఎమ్మెల్యే సతీశ్‌బు, ప్రిన్సిపాల్ హనుమ కుమార్, అధ్యాపకులు సంతాపం తెలిపారు.

స్వగ్రామం చేరిన రమేశ్ మృతదేహం

గంగాధర: జీవనోపాధికోసం గల్ఫ్ వెళ్లి అనారోగ్యంతో మృతిచెందిన సుందరగిరి రమేశ్(35) మృతదేహం బుధవారం ఇంటికి చేరింది. మండలంలోని ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన రమేశ్ ఇటీవల అప్పులు చేసి కుటుంబ పోషణ కోసం గల్ఫ్ వెళ్లాడు. అక్కడ కంపెనీలో పనిలేక పోవడంతో మనస్తాపానికి గురికావడంతో ఆరోగ్యం క్షీణించి మే 10వ తేదీన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు.

అకౌంట్ ఫ్రీజ్‌తో లబ్ధిదారులకు ఇబ్బందులు

శంకరపట్నం: మరుగుదొడ్డి బిల్లు చెక్కులను బ్యాంక్‌లో డ్రా చేసుకునేందుకు వెళ్లిన లబ్ధిదారులు కార్యదర్శి, సర్పంచ్ బ్యాంక్ అకౌంట్ ఫ్రీజ్‌కావడంతో అవాక్కయ్యారు. మండలంలోని లింగాపూర్ గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించి ఏడాదైనా బిల్లులు రాలేదని ఇటీవల గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. డీఎల్‌పీవోను విచారణ చేయాలని ఆదేశించడంతో ఈ నెల1న గ్రామానికి హుజూరాబాద్ డీఎల్‌పీవో శ్రీనివాస్ వస్తున్నారని మే31న కొంతమందికి మరుగుదొడ్లకు సంబంధించిన బిల్లులు డ్రా చేసుకునేందుకు కార్యదర్శి చెక్కులు అందించారు. అకౌంట్ ఫ్రీజ్‌తో వెనుదిరిగారు. ఈవిషయమై ఎంపీవో బషీరొద్దీన్‌ను వివరణ కోరగా త్వరలో బిల్లులు అందిస్తామన్నారు.

'నీట్'లో మెరిసిన విద్యార్థిని


షేక్ ఉమ్రా

జమ్మికుంట: మున్సిపల్ పరిధి అబాది జమ్మికుంట గ్రామానికి చెందిన విద్యార్థిని షేక్ ఉమ్రా నీట్ ఫలితాల్లో 561 మార్కులతో మెరిసింది. షేక్ గౌస్, సాజిదాసుల్తానాకు ఇద్దరు కూతుళ్లు, పెద్దకూతురు షేక్ హజ్రా కాకతీయ మెడికల్ కళాశాల వరంగల్‌లో ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. రెండో కూతురు షేక్ ఉమ్రా అక్కను ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో నీట్‌లో అత్యధిక మార్కులు సాధించింది. హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న తండ్రి గౌస్ ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నందుకు అధికారులు, స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు అభినందించారు.

నాన్‌టీచింగ్ వర్కర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

కరీంనగర్: మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ నాన్ టీచింగ్ వర్కర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య అన్నారు. బుధవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో నాన్ టీచింగ్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. ఈపీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అధికారుల వేధింపులు అరికట్టాలని కోరితే గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీకి కార్మిక లోకం మద్దతు తెలిపిందని, కొత్త ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉమ్మడి జిల్లా మైనారిటీ స్కూల్స్ నాన్ టీచింగ్ కార్మికుల సంఘం కన్వీనర్‌గా శ్రీకాంత్, కో–కన్వీనర్‌గా మీరజ్ హుస్సేన్, 21 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు సమ్మయ్య తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బుచ్చయ్య యాదవ్, నాయకులు శ్రీకాంత్, స్రవంతి, నజీర్, స్వప్న అరుణ పాల్గొన్నారు.

ఎల్లమ్మకు పట్నాలు, పోచమ్మకు బోనాలు

మానకొండూర్: మండలంలోని ఖాదర్‌గూడెం గ్రామంలో గొల్ల, కుర్మ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రేణుక ఎల్లమ్మ పట్నాలు, బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గొల్ల కుర్మలు ఉదయం బోనాలతో గ్రామ సమీపంలోని ఆలయానికి చేరుకున్నారు. ఒగ్గు కళాకారులతో పట్నాలు వేయించారు. అనంతరం పిల్లాపాపలను చల్లగా చూడాలని, పాడిపంటలు బాగా పండాలని ఎల్లమ్మ తల్లికి మొక్కుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేశవపట్నంలో...

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో గ్రామస్తులు బుధవారం పోచమ్మతల్లి బోనాలు నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలు, డప్పుచప్పుళ్ల మధ్య ఆలయానికి తరలివెళ్లి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.

పెద్దమ్మతల్లికి పాలాభిషేకం

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో బుధవారం పెద్దమ్మతల్లికి పాలాభిషేకం చేశారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మామిడి సంపత్, కుల పెద్ద కుందేళ్ల వెంకటయ్య, ఆలయ కమిటీ చైర్మన్ మామిడి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కీసర రాజ్‌కుమార్, కార్యదర్శి ఎండీ రాజ్‌కుమార్, డైరెక్టర్లు మామిడి చంద్రమౌళి, మామిడి పెద్ద రాజు, చిన్న రాజు, సాయి, రాజన్న పలువురు పాల్గొన్నారు.


కేశవపట్నంలో నెత్తిన పోచమ్మ బోనాలతో మహిళలు


పెద్దమ్మతల్లికి క్షీరాభిషేకం చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు


మానకొండూర్: ఖాదర్‌గూడెం గ్రామంలో నెత్తిన బోనాలతో వెళ్తున్న గొల్ల, కుర్మలు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి


మొక్కలు నాటుతున్న మేజిస్ట్రేట్ పద్మసాయిశ్రీ


శంకరపట్నం: ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ అనుపమ

హుజూరాబాద్: పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలని మున్సిఫ్ మేజిస్ట్రేట్ పద్మ సాయిశ్రీ అన్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని, మొక్కలు నాటడంతో వాతావరణ సమతుల్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌనుకుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మట్టెల తిరుపతి, ఏజీపీ కేతిరి శ్రీనివాస్‌రెడ్డి, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పులుగు లింగారెడ్డి, ముశం మౌనిక, కామని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: భవిష్యత్ తరాల బాగు కోసం అందరం మొక్కలు నాటాలని వరంగల్ ఎన్ఐటీ మెకానికల్ విభాగం అధ్యాపకుడు డాక్టర్ అంబాప్రసాద్ అన్నారు. మండలంలోని సింగాపూర్ గ్రామం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. శంకర్ అధ్యక్షతన ల్యాండ్ డీజర్టిఫికేషన్ అండ్ డాట్ రెజిలియన్స్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమిని పరిరక్షించాల్సిన బాధ్యతపై అందరిపై ఉందన్నారు. దినదినం కాలుష్యం పెరుగుతోందని, కాలుష్య నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. భవిష్యత్ తరాలు బాగుండాలంటే అందరూ పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వర్‌రావు, ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా వరంగల్ చైర్మన్ డాక్టర్ అనుముల రామచంద్రారెడ్డి, సెక్రటరి గిరాధర్ తదితరులు ఉన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లిలో పర్యావరణ పరిరక్షణ కోసం సనా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ఏలేటి సుధాకర్, సొసైటీ అధ్యక్షురాలు మహమ్మద్ అస్మభాను, మహమ్మద్ సలాముద్దీన్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యాపకుడు అంబాప్రసాద్

ప్లాస్టిక్‌వాడకం తగ్గించాలి

శంకరపట్నం: ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని తహసీల్దార్ అనుపమ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొలంగూర్‌లో మొక్కలు నాటించారు. ప్లాస్టిక్ వల్లే కలిగే అనర్థాలు, నీటి ప్రాముఖ్యతను వివరించిన అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, ఏపీవో శారద, కూలీలు పాల్గొన్నారు.



బోర్‌మోటారు బిగించారు

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి గ్రామంలో బోర్ మోటారు పనిచేయకపోవడంతో 'తీశారు..పక్కన పెట్టారు 'అనే కథనం 'సాక్షి'లో ప్రచురితమైంది. అధికారులు బుధవారం ఉదయమే గ్రామానికి చేరుకొని తక్షణ చర్యలు చేపట్టారు. కాలిన బోర్‌మోటార్ స్థానంలో మరోమోటారును బిగించారు. దీంతో తాగునీటి కష్టాలు తీరినట్టేనని కాలనీవాసులు తెలిపారు.

గోరక్షక కరపత్రాల ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీహెచ్‌పీ నాయకులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కనుకులగిద్దె గ్రామంలో వీహెచ్‌పీ మండలాధ్యక్షుడు కంకణాల రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు గోరక్షకు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. గోరక్షణకు ప్రభుత్వం శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గోరక్ష ప్రముఖ్ అనిల్, వీహెచ్ మండల కార్యదర్శి చంద్రయ్య, వివిధ గ్రామాల అధ్యక్షులు సురేశ్, పల్లె ప్రతాప్‌రెడ్డి, బండ సంతోష్, బోయిన కొండల్, సుధాకర్‌రెడ్డి, కిషన్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

గంగాధర: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పాఠశాలల ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు సూచించారు. మండలంలోని పత్తికుంటపల్లి, రంగరావుపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం రంగరావుపల్లి గ్రామంలో విద్యార్థుల కోసం దుస్తులు కుడుతున్న కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థుల దుస్తుల తయారీ పూర్తి కావొచ్చిందన్నారు. డీఈవో వెంట మండల విద్యాధికారి వేణుకుమార్ ఉన్నారు.


పనులు పరిశీలిస్తున్న డీఈవో జనార్దన్‌రావు

ఓటమి గెలుపునకు నాందిగా భావించాలి


బహుమతులు ప్రదానం చేస్తున్న వైస్ ఎంపీపీ వీరారెడ్డి

తిమ్మాపూర్: ఓటమి గెలుపునకు నాంది అని తిమ్మాపూర్ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి అన్నారు. మండలంలోని రేణికుంటలో నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, మెమెంటోలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆటల్లో పాల్గొనాలన్నారు. టోర్నమెంట్‌లో 52 టీంలు పాల్గొనగా.. ఫైనల్ మ్యాచ్‌లో మొగిలి పాలెం టీం రేణికుంట జట్టుపై విజయం సాధించింది. విజేత, రన్నరప్ టీంలకు నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. టోర్నమెంట్ లో పలువురు అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. టోర్నమెంట్‌కు రాఘవేంద్ర ఆస్పత్రి యాజమాన్యం, మాజీ సర్పంచ్ బొల్లం సుధాకర్, వ్యాపారి బోనగిరి వేణుగోపాల కిషన్ సహకరించారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు కొర్రి వంశీ,బోయిని శేఖర్, జక్కి అనిల్, బావండ్ల ప్రవీణ్, బోయిని సురేశ్, మాజీ సర్పంచ్ బొల్లం సుధాకర్, రాఘవేంద్ర హాస్పిటల్ డాక్టర్ శరత్ కుమార్ రెడ్డి, వెంకన్న, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎలుక అంజనేయులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణానికి తీర్మానం

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో నల్ల పోచమ్మ, ఊర పోచమ్మ, హనుమాన్ ఆలయాల పునఃనిర్మాణానికి గ్రామానికి చెందిన నేచర్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కుల, యువజన సంఘాల నాయకులు, పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిదులు గ్రామ పంచాయతీ వద్ద ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో శిథిలమైన పలు దేవాలయాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అందించాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షుడు కాసారపు పర్శరాంగౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీకాంత్‌గౌడ్, ఉపాధ్యక్షుడు పైండ్ల శ్రీనివాస్, గడ్డం రత్నాకర్, దాసరి రవిశాస్త్రి, అనిల్, వేంకటేశ్ పలువురు పాల్గొన్నారు.


సమావేశమైన పలు కులసంఘాల నాయకులు

పండ్లు పంపిణీ, రక్తదానం


పండ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ

చొప్పదండి: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినం పురస్కరించుకొని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, పట్టణశాఖ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్, నాయకులు పట్టణంలోని పీహెచ్‌సీలో బుధవారం రోగులకు పండ్లు అందజేశారు.

రామడుగు: మండల కేంద్రంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షుడు జవ్వాజీ హరీశ్, పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి, జిల్లా మహిళ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

గంగాధర: ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు 30 మంది గంగాధరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రక్తదానం చేసినవారికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు.


రక్తదానం చేస్తున్న ఎమ్మెల్యే అభిమానులు

అనుమతి లేని కాలేజీలపై చర్యలు తీసుకోండి

కరీంనగర్: అనుమతి లేని ఇంటర్ కళాశాలలపై చర్య తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామారపు వెంకటేశ్, మచ్చ రమేశ్ కోరారు. ఈ మేరకు బుధవారం డీఐఈవో జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతి లేని కళాశాలల జాబితాను బహిర్గతం చేయాలని, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో సైన్స్ విద్యార్థులకు ల్యాబ్స్, ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్స్ వంటి పరికరాలను అందుబాటులో ఉంచి, నాణ్యమైన విద్య అందేలా చూడాలన్నారు. ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మామిడిపెల్లి హేమంత్, జిల్లా నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు


చిగురుమామిడి బస్టాండ్ ఆవరణలో సంబరాలు చేసుకుంటున్న బీజేపీ కార్యకర్తలు, నాయకులు

చిగురుమామిడి: కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌కుమార్ భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు బుధవారం సంబరాలు నిర్వహించారు. టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే బీజేపీకి ఎక్కువ ఓట్లు వచ్చాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, సిద్దిపేట్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బొమ్మగాని సతీష్, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ జేరిపోతుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు శంకర్, పడాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ రెండోసారి గెలుపొందడంతో మండలంలోని కనగర్తి గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకుడుమట్ట పవన్‌రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి డప్పుచప్పుళ్ల మధ్య సంబరాలు జరుపుకున్నారు. కనగర్తి గ్రామం నుంచి బీజేపీకి మంచి మెజార్టీ ఇచ్చిన ప్రజలందరికి పవన్ ధన్యవాదాలు తెలిపారు.


రామడుగులో..

నాయకులు బాల్‌రెడ్డి, బండి రాజు,రామంచ సంపత్,ఓంకార్, సతీష్, మట్ట సుధాకర్‌రెడ్డి, కిరణ్, వట్టిపల్లి శరత్, రాజయ్య, ఐలయ్య, భాస్కర్, సంపత్, మహేందర్ ,అశోక్,రాజు పాల్గొన్నారు.

రామడుగు: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సంబరాలను జరుపుకున్నారు. ప్రధాన రహదారి వెంట ర్యాలీ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌యాదవ్, ఎంపీటీసీ రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులున్నారు.